# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.18.10.2025.**

**స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు**

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నేడు "క్లీన్ ఎయిర్" కార్యక్రమం.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.యస్ గారు సూచనల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్లోను, ఏ.సి.పి. ఆఫీసుల్లోనూ, డి.సి.పి.ఆఫీసుల్లో, ఎస్.బి. సి.సి.ఆర్.బి. ఆఫీసులలోని పరిసరాలను శుభ్రపరిచి ఆయా ఆవరణాలలో మొక్కలను నాటడం జరిగింది. అనంతరం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పర్యావరణ పరిరక్షణ కు తమ వంతు కృషి చేస్తామని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా పోలీసు అదికారులు మాట్లాడుతూ చెట్లు భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు పేర్కొన్నారు. చెట్లు అనేక రకాల జంతువులు, పక్షులకు ఆవాసాలను అందించి జీవ వైవిధ్యాన్ని కాపాడతాయన్నారు. స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి విధి అని, స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా మనం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలో మనస్సు ప్రశాంతంగా ఉండి, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని తెలిపారు. నేడు మనం తీసుకునే చర్యలు భావి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు. ఈ నేపధ్యంలో కార్యాలయాలలో పరిశుభ్రతను పాటించి శుభ్రపరిచినారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో

మొక్కలు నాటించడం జరిగింది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్య పరిరక్షణ, వృత్తి పట్ల క్రమశిక్షణ కలిగి ఉండాలని ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్ ల సిబ్బంది మరియు అధికారులు సంబంధిత సబ్ డివిజన్లలో శనివారం నాడు ఉదయం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

* * *